నిరంతరం ప్రజా సేవకే అంకితం..

బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబర్ 15 : నిరంతరం ప్రజా సేవకే తన అంకితమవుతున్న తన పట్ల ప్రజల ఆదరాభిమానాలు ఎంతో సంతృప్తి నిస్తున్నాయని విప్, బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. అయిదేండ్లు ప్రజల కోసం పని చేస్తున్న తన కోసం ఓటింగ్ రోజున తన కోసం కేటాయించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ వాసులు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, నార్నె శ్రీనివాస్‌రావులతో కలిసి గాంధీ ఆత్మీయ సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో వెనకబడి ఉన్న డివిజన్‌లను వేలాది కోట్ల నిధులతో ఎంతో అభివృద్ధి పరిచినట్లు, విస్తృమైన మౌలిక వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ శాతవాహన కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న విప్ గాంధీ

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం..

మియాపూర్, నవంబర్ 15 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి , విప్ అరెకపూడి గాంధీకి మద్దతుగా మియాపూర్ డివిజన్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం సాగుతున్నది. డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పాటుపడుతున్న విప్ గాంధీకి ప్రజలంతా అండగా నిలవాలని ఓటుతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు . రూ. 100 కోట్లకు పైగా నిధులను వెచ్చించి డివిజన్‌లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీలు, వరద కాలువలు , పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. అభివృద్ధికి పాటుపడే గాంధీకే మరోమారు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. జేపీనగర్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆయన భార్య ఉప్పలపాటి సుమలతలు కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

విప్‌కు మద్దతుగా కార్పొరేటర్ల ప్రచారం....

మియాపూర్, నవంబరు 15 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా కార్పొరేటర్లు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, మియాపూర్ డివిజన్లలో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాస్‌రావు, దొడ్ల వెంకటేశ్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్‌ల నేతృత్వంలో పార్టీ శ్రేణులు తమ డివిజన్‌లలో ఇంటింటికీ వెళుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఏండ్ల తరబడి వెనకబడి ఉన్న నియోజకవర్గం మౌలిక వసతుల పరంగా ఎంతో పురోగతి సాధించిందని, ఇది బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమయిందన్నారు. ప్రజలంతా గాంధీకి మద్దతుగా నిలిచి మూడోసారి విజయాన్నందించాలని కోరారు.

మియాపూర్ డివిజన్ జేపీనగర్‌లో ఇంటింటి ప్రచారంలో తన సతీమణి ఉప్పలపాటి సుమలతతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

అభివృద్ధి, సంక్షేమాలకే ప్రజల మద్దతు...

కొండాపూర్, నవంబర్ 15 : బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా డివిజన్ పరిధిలోని సురక్ష ఎన్క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్, సురక్ష హిల్స్, సత్య ఎన్క్లేవ్, విద్యానగర్, అర్జున్‌రెడ్డి కాలనీ, డిఫెన్స్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాలకే ప్రజలు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో పార్టీ శ్రేణులతో ప్రచారంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ మంజులరెడ్డి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా ఆయన కుమారుడు పృథ్వీ గాంధీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీత గాంధీలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు.

– కొండాపూర్, నవంబర్ 15

తొలి సారిగా రెండు ఓటింగ్ యంత్రాలు

- శేరిలింగంపల్లి బరిలో నోటా సహా 32 మంది అభ్యర్థులు
- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

మియాపూర్, నవంబరు 15 : శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసన సభ్యత్వానికి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. తద్వారా నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు సహా స్వతంత్ర అభ్యర్థులంతా కలిపి మొత్తం 31 మంది బరిలో ఉన్నట్లు లెక్క తేలింది. ఉపసంహరణకు చివరి రోజైన బుధవారం నాడు కేవలం ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మాత్రమే తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఖరారైంది. అయితే ఒక ఓటింగ్ యంత్రంలో గరిష్టంగా 16 గుర్తులే ఉంటుండగా.. అందులో 15 మంది అభ్యర్థులు కాగా 16 వది నోటా. ఈ శాసన సభ సభ్యత్వానికి 31 మంది బరిలో ఉన్న నేపథ్యంలో రెండో ఓటింగ్ యంత్రంలో మరో 15 మంది అభ్యర్థుల పేర్లు గుర్తులు సరిపోనున్నాయి. నోటాను తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉన్న నేపథ్యంలో.. 32వ గుర్తుగా నోటా రానున్నది. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రధాన రాజకీయ పక్షాలు, స్వతంత్ర అభ్యర్థులతో ఒకే ఓటింగ్ యంత్రంతోనే ఓటింగ్ జరగ్గా.. తొలి సారిగా ఒకటికి మించి ఓటింగ్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి వస్తుండటం గమనార్హం. అయితే ఈ సారి బరిలో 31 అభ్యర్థులు ఖరారు కావటంతో కేవలం రెండు యంత్రాలలో నోటాతో సహా ఓటింగ్ ప్రక్రియ ముగియనున్నది. నోటాతో కలిసి మొత్తం 32 సంఖ్య తేలటంతో రెండో ఓటింగ్ యంత్రం తప్పనిసరి కానున్నది. ఉపసంహరణ గడువు సైతం ముగియటంతో ఇక భారీ బ్యాలెట్ నియోజకవర్గ ఓటర్ల ముందుకు రానున్నది. పోటీలోని అభ్యర్థుల సంఖ్య సైతం తేలటంతో నియోజకవర్గ ఎన్నికల అధికారులు బ్యాలెట్ పేపర్ ముద్రణ నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

అనాథ చిన్నారులకు నవద్వీప ఫౌండేషన్ చేయూత

కొండాపూర్, నవంబర్ 15 : అనాథ చిన్నారుల బాగోగులకు నవద్వీప ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చింది. హైటెక్‌సిటీలోని మైంహోం నవద్వీప ఫౌండేషన్ కేపీహెచ్‌బీలోని మైత్రి ఆర్ఫన్ హోంకు రూ. 20వేల చెక్‌ను అందజేశారు. అనాథాశ్రమంలోని చిన్నారుల భోజన ఖర్చులతో పాటు స్కూల్ యూనిఫారమ్‌ల నిమిత్తం ఆర్థిక సాయమందజేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా పలువురు అనాథ చిన్నారులు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న పలువురికి తమ వంతుగా ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్ల సత్యనారాయణ, ఇందిరా రాణి, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నిత్య పడి పూజ..అల్పాహారం..

మియాపూర్, నవంబర్ 15 : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి నిత్య పడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, ఐనేని సుదర్శన్‌రావులు బుధవారం తెలిపారు. పూజ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక బృందంతో భజన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పూజాదికాల అనంతరం అయ్యప్ప స్వాములకు నిత్యం అల్పాహార వితరణ చేపట్టనున్నామన్నారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పూజాదికాలు, అల్పాహార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

క్రీడాభ్యున్నతికి కృషి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 15 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఖాళీ స్థలాలను క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్ది క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందించినట్లు ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. నేపాల్‌లో జరిగిన ఇండోనేపాల్ మిక్స్‌డ్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మూసాపేటకు చెందిన వేదవ్యాస్, బాలరాజులు ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సాధించారు. కాగా.. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఛాంపియన్‌షిప్ సాధించిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమన్న లక్ష్యంతో ప్రభుత్వం పార్కులను, క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసిందన్నారు. యువతకు ఓపెన్ జిమ్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు.

CAUTION NOTICE

The Public in general are hereby notified and cautioned that my client Ms. Mukudi Baby @ Baby Shalini d/o. Sri. M. Pochaiah is the original owner of the following schedule of properties which are subjudice in O.S. No. 787/2017 before the Hon' ble VIII Addl. District & Sessions Judge and in O.S. No. 1486/2018 before the Hon'ble II Addl. District & Sessions Judge, R.R.District at L.B.Nagar:

1) All that property bearing Sy. No. 2/AA admeasuring to an extent of Ac 0-09 Gts, situated at Kokapet Village, Gandipet (erstwhile Rajendranagar) Mandal, R.R. District, having patta No. 326 Pass Book No. 392082, Title deed No.360921 and bounded by: North: Sy. No.100/Government land South: Road, East: Land of Alivelu Manga & Manemma West: Part of Sy. No. 2/A / Chakali Balraj.

2) All that the Open Plot bearing in Survey No. 2/ఆ, admeasuring 484 Sq. Yards equivalent to 404.62 Sq. Mts situated at Kokapet Village & Gram Panchayat, erst while Rajendranagar Mandal, Ranga Reddy Dist., under the SRO of Rajendra nagar and bounded by: NORTH: Land of P. Balaiah and C. Pochaiah SOUTH: Land of Gandaiah and C. Machaiah EAST: Land of C. Balraj, WEST: 12'-0" Wide Road. General public is hereby cautioned not to deal or enter into any sort of transaction/s with respect to the above said properties. If any person/s deals or enter into any transaction they will be doing so at their own risk and peril and criminal process of law at their own costs and consequence. Hence this caution notice.

Sd/- Smt. GAYATHRI, Advocate,
Office at: Flat 103, 1-10-186,
Rajeswari Castle Apartments, Street No. 7,
Ashok Nagar, Hyderabad-500020,
Ph: 9391327107,9550570740